ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 12.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో యువత మహాత్ముల జీవితాల గురించి సంగ్రహంగా తెలుసుకుని స్ఫూర్తి పొందాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.

2. వివిధ అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం మధ్య పార్లమెంట్ ఉభయ సభలు ఈరోజు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.

3. మన దేశంలో 14 రాష్ట్రాల్లో 33 గజ అభయారణ్యాల ద్వారా ఏనుగుల పరిరక్షణకు అనేక చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ చెప్పారు.

4. అమెరికా లోని సెయింట్ లూయిస్‌లో జరిగిన Sinquefield Cup చెస్ టోర్నమెంట్ రెండో రౌండ్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద గెలుపొందారు.

-------------------------

**REV. PM-BOOK RELEASE**

ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో మాజీ అధ్యక్షుడు రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ "ట్రైయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్"ను విడుదల చేశారు. ఈ ఆత్మకథ మాజీ అధ్యక్షుడు రామ్‌నాథ్ కోవింద్ అసాధారణ జీవిత ప్రయాణం గురించిన వ్యక్తిగత వివరాలను తెలియజేస్తుంది. ఆయన బాల్యం నాటి అనుభవాలు, పోరాటాలు, విజయాల నుండి మొదలుకొని విశిష్టమైన ప్రజా జీవితం భారతదేశ 14వ రాష్ట్రపతిగా ఆయన చేసిన సేవల వరకు ఈ గ్రంథం వివరిస్తుంది. ఆయన ప్రయాణాన్ని, ప్రజా సేవను తీర్చిదిద్దిన

విలువలు, అనుభవాలు  పరిస్థితులపై ఈ పుస్తకం చక్కటి అవగాహన కల్పిస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడిన మోదీ, రాష్ట్రపతిగా రామ్‌నాథ్ కోవింద్ మార్గదర్శకత్వం తనకు ఎంతో పెద్ద బలంగా నిలిచిందని అన్నారు. రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ ఆయన జీవితం, వ్యక్తిత్వం  అందించిన సేవలను తెలియజేయడమే కాకుండా, భారతీయ ప్రజాస్వామ్యానికి  సమాజానికి ఒక గొప్ప వారసత్వంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. రామ్‌నాథ్ కోవింద్ జీవిత ప్రయాణాన్ని ఆయన స్వంత మాటల్లో తెలుసుకోవాలని, ఆయన రచనలు  అనుభవాలను చదవాలని ప్రధాని మోదీ యువతరానికి పిలుపునిచ్చారు.

**S/B PM - MODI**

మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావ్ పూలే  సావిత్రిబాయి పూలే వంటి మహానుభావులు భారతదేశ పునర్నిర్మాణాన్ని కలలు కన్నారని, అత్యంత పేదలు  అణగారిన వర్గాల వారు కూడా అత్యున్నత స్థానాలను అధిరోహించే అవకాశం లభించే భారతదేశం కావాలని ఆకాంక్షించారని ఆయన అన్నారు. రామ్‌నాథ్ కోవింద్ లాంటి ప్రముఖులు తమ కష్టపడే తత్వంతో, సామర్థ్యాలతో తమ జీవితాలను మార్చుకోవడమే కాకుండా, ఆనాటి శతాబ్దాల నాటి కలలను, ఆదర్శాలను వాస్తవ రూపంలోకి మార్చడంలో కీలక పాత్ర పోషించారని మోదీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌నాథ్ కోవింద్ మాట్లాడుతూ, రాజకీయాలు కేవలం అధికారాన్ని పొందే సాధనం కాదని, దేశానికి సేవ చేసే ఒక పనిముట్టు అని అన్నారు. విద్య అనేది అంతులేని అవకాశాలకు తలుపులు తెరుస్తుందని, జీవితంలో కొత్త దిశలను  లెక్కలేనన్ని అవకాశాలను అందిస్తుందని ఆయన తెలిపారు.

**NSD**

**-----------------------**

**LS – ADJOURN**

నీట్ అంశంపై విద్యార్థుల నిరసనల సమయంలో జరిగిన పోలీసు చర్యల ఆరోపణలతో సహా పలు అంశాలపై ప్రతిపక్షాల ఆందోళనల కారణంగా లోక్‌సభ మధ్యాహ్నం 2:00 గంటల వరకు వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశమైనప్పుడు, లోక్‌సభ స్పీకర్

ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను చేపట్టడానికి ప్రయత్నించారు, అయితే ప్రతిపక్ష సభ్యులు విద్యార్థుల నిరసనల సమయంలో జరిగిన పోలీసు చర్యల ఆరోపణ  అయోధ్య రామమందిర విరాళాలలో అవకతవకల ఆరోపణలపై ఆందోళన లేవనెత్తారు. నేడు దేశం అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటోందని బిర్లా తెలిపారు. విద్య, విజ్ఞాన శాస్త్రం, అంతరిక్షం, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవస్థాపకతతో సహా అనేక రంగాలలో దేశ యువత ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన అన్నారు. దేశ యువత సామర్థ్యాల కారణంగా భారతదేశం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందని స్పీకర్ చెప్పారు. దేశ యువత తమకు సంబంధించిన అంశాలపై చర్చలు జరగాలని కూడా కోరుకుంటున్నారని ఆయన అన్నారు. సభ సజావుగా సాగేలా సహకరించాలని స్పీకర్ ప్రతిపక్ష సభ్యులందరికీ విజ్ఞప్తి చేశారు.

**S/B – OM BIRLA**

విధానాలు  అభిప్రాయాల విషయంలో భేదాభిప్రాయాలు ఉండవచ్చు కానీ, దేశ ప్రజలు పార్లమెంటు పనిచేయడం చూడాలనుకుంటున్నారని ఆయన అన్నారు. పార్లమెంటు గౌరవాన్ని భంగపరచవద్దని  ప్రశ్నోత్తరాలు చేపట్టేందుకు సభను అనుమతించాలని ప్రతిపక్ష సభ్యులను స్పీకర్ కోరినప్పటికీ, ప్రతిపక్షాలు తమ డిమాండ్లపై నిలబడి ఆందోళన కొనసాగించాయి. స్పీకర్ సభను మధ్యాహ్నం 2:00 గంటలకు వాయిదా వేశారు.

**NSD**

------------------------

**RS – ADJOURN**

నీట్ సమస్యపై విద్యార్థుల నిరసనల సమయంలో జరిగిన పోలీసు చర్యల ఆరోపణలతో సహా పలు అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం కారణంగా రాజ్యసభ మధ్యాహ్నం 2:00 గంటల వరకు వాయిదా పడింది. ఉదయం 11:00 గంటలకు సభ సమావేశమైనప్పుడు, మంత్రులు తమ సంబంధిత మంత్రిత్వ శాఖలకు సంబంధించిన పత్రాలను సభ టేబుల్‌పై ఉంచారు. రక్షణ, ఆర్థికం, రవాణా, పర్యాటకం  సంస్కృతి, వ్యవసాయం, పశుసంవర్ధక  ఆహార ప్రాసెసింగ్, బొగ్గు గనులు  ఉక్కు శాఖలకు సంబంధించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదికలను కూడా సభలో ప్రవేశపెట్టారు. ప్రతిపక్షాల నినాదాల మధ్య చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ జీరో

అవర్‌ను చేపట్టారు. విపరీతమైన కోలాహలం మధ్య చైర్మన్ సభను మధ్యాహ్నం 2:00 గంటలకు వాయిదా వేశారు.

**NSD**

-----------------------

**VP-Har ghar tiranga**

భారత స్వాతంత్ర్య పోరాటానికి వందేమాతరం స్ఫూర్తినిచ్చిందని, నేటికీ దేశ గుర్తింపును బలోపేతం చేస్తూనే ఉందని ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ అన్నారు. జాతీయ గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.. వీర్ సావర్కర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, తిరుపూర్ కుమారన్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఆయన గుర్తు చేసుకున్నారు, వారి ధైర్యం వందేమాతరం స్ఫూర్తిని సజీవంగా ఉంచిందని అన్నారు.

**NSD**

-----------------------

**KIRTI VARDHAN- ELEPHANT DAY**

**జీవ** వైవిధ్యమతో  వాతావరణం, అడవులు  వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈరోజు ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచంలోని వన్య ఏనుగులలో దాదాపు 60 శాతం భారతదేశంలోనే నివసిస్తున్నాయని, దీనివల్ల భారతదేశం ఏనుగుల పర్యావరణ వారసత్వానికి సజీవ చిహ్నంగా నిలుస్తోందని అన్నారు. సోషల్ మీడియా పోస్ట్‌లో, భారతదేశం భూమిపై అత్యంత సంపదవంతమైన  వైవిధ్యమైన భూభాగాలను కలిగి ఉందని సింగ్ పేర్కొన్నారు. కీలకమైన ఆవాసాలను పరిరక్షించడానికి ఏనుగుల  వలస మార్గాలను సంరక్షించడానికి దేశంలో 14 రాష్ట్రాలలో 33 ఏనుగుల రిజర్వ్‌లు ఉన్నాయని ఆయన చెప్పారు. ఆసియా ఏనుగులకు మన దేశంలో సాంస్కృతిక ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. ఏనుగులు పర్యావరణ ఇంజనీర్లుగా పనిచేస్తాయని మంత్రి అభివర్ణించారు.

**NSD**

-----------------------

**Bhupendar yadav-Environment day**

ప్రపంచ ఏనుగుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రి భూపేందర్ యాదవ్ భారత్ లో ఏనుగులు, మానవుల భాగస్వామ్య భవిష్యత్తు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. దేశంలోని 14 రాష్ట్రాలలో 33 ఏనుగు రిజర్వ్ లు, శాస్త్రీయంగా ధృవీకరించబడిన 150 ఏనుగు కారిడార్లు ఏర్పాటు చేశామని, అధునాతన పర్యవేక్షణ ద్వారా మానవ-ఏనుగుల సంఘర్షణను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

**NSD**

-----------------------

**Jitendra singh -Vikram sarabhai**

భారత అంతరిక్ష పితామహుడు, ఇస్రో తొలి చైర్మన్ డాక్టర్ విక్రమ్ సారాభాయ్ జయంతి సందర్భంగా కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు..నాడు ఒక సాధారణ శాస్త్రీయ సెటప్‌లో కూర్చొని భారత్ కోసం సారాభాయ్ కన్న కలలు, నేడు అద్భుత విజయాలుగా సాకారమై ప్రపంచవ్యాప్తంగా దేశ కీర్తిని చాటుతున్నాయని సోషల్ మీడియా పోస్ట్‌లో కొనియాడారు.

**NSD**

-----------------------

**Maha-landslide**

ముంబైలోని ఘట్‌కోపర్ ప్రాంతంలో చిరాగ్ నగర్, గౌషియా చాల్ వద్ద భారీ వర్షం కారణంగా తెల్లవారుజామున 3 గంటల సమయంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా ఆరు నుంచి ఎనిమిది మంది చిక్కుకుపోయారని భావిస్తున్నారు.. ప్రస్తుతం ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది, బిఎంసి సిబ్బంది, అంబులెన్స్‌లతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

**NSD**

-----------------------

**WORLD BANK-PAK FUNDS**

బలూచిస్థాన్‌లోని వరద బాధితుల కుటుంబాల కోసం కేటాయించిన వేల కోట్ల రూపాయల నిధులను మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్‌లకు మళ్లించాలని పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకున్న

నిర్ణయంపై ప్రపంచ బ్యాంకు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ చర్య పేదరికాన్ని మరింత పెంచుతుందని  బలహీన కుటుంబాలకు విపత్తు ముప్పును పెంచుతుందని బ్యాంకు హెచ్చరించింది.

**NSD**

-----------------------

**DURAND CUP**

ఫుట్‌బాల్‌లో, గౌహతిలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఈరోజు జరిగిన 135వ డ్యూరాండ్ కప్ గ్రూప్ ఎఫ్ చివరి మ్యాచ్‌లో నార్త్‌ఈస్ట్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్ ఎఫ్‌సీ1పై 3-1 తేడాతో ఘన విజయం సాధించి, గ్రూప్ దశలో అజేయ రికార్డుతో క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లింది. డ్యూరాండ్ కప్ మొట్టమొదట 1888లో హిమాచల్ ప్రదేశ్‌లోని షిమ్లా, అన్నాలేలో నిర్వహించబడింది. ఈ టోర్నమెంట్ ఆసియాలోనే అత్యంత పురాతనమైన ఫుట్‌బాల్ క్లబ్ టోర్నమెంట్‌గా  ప్రపంచంలో ఐదవ అత్యంత పురాతన జాతీయ ఫుట్‌బాల్ పోటీగా నిలిచింది.

**NSD**

-----------------------

**Pragnananda-chess tour**

యునైటెడ్ స్టేట్స్‌లోని సెయింట్ లూయిస్‌లో జరిగిన Sinquefield Cup చెస్ టోర్నమెంట్ రెండో రౌండ్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద విజయం సాధించాడు. గ్రాండ్ చెస్ టూర్ ఆఖరి పోటీ అయిన ఈ టోర్నమెంట్‌లో ప్రజ్ఞానందకు ఇదే మొదటి విజయం. గేమ్ ప్రారంభం నుంచే ప్రజ్ఞానంద పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు.

**NSD**

-----------------------

**SHAILESH:: KAMINI DP-I 12.08.2026**
**REV. PM-BOOK RELEASE**

Prime Minister Narendra Modi today released the autobiography of former President Ram Nath Kovind, titled 'Triumph of the Indian Republic: My Life, My Struggles' in New Delhi. The autobiography offers a deeply personal account of Mr Kovind’s remarkable life journey, tracing his experiences, struggles and achievements from his early years to his distinguished public life and eventual service as the 14th President of India. The book provides insights into the values, experiences and circumstances that shaped his journey and public service.

Speaking on the occasion, Mr Modi said that Ram Nath Kovind’s guidance as the President has been a great source of strength for him. He said that Mr Kovind's autobiography will not only provide insights into his life, personality, and contributions but also serve as a legacy for Indian democracy and society. Prime Minister Modi said that even after retiring from the country’s highest constitutional office, Ram Nath Kovind has remained actively engaged and continues to work on important issues such as One Nation, One Election.

**(Byte - Narendra Modi)**

Prime Minister Modi urged the younger generation to learn about Ram Nath Kovind’s life journey in his own words and read about his writings and experiences. He said, great personalities such as Mahatma Gandhi, Babasaheb Ambedkar, Jyotiba Phule and Savitribai Phule dreamed of rebuilding India, an India where even the poorest and most deprived would have the opportunity to reach the highest positions. Mr Modi said that personalities like Ram Nath Kovind, through their hard work and capabilities, have not only transformed their own lives but have also played a significant role in turning those centuries-old dreams and visions into reality.

**(Byte - Narendra Modi)**

On the occasion, Ram Nath Kovind said that politics is not merely a means of acquiring power, but an instrument of serving the nation. He said, education opens the doors to countless possibilities and provides new directions and innumerable opportunities in life. Mr Kovind said that today, under the Pradhan Mantri Awas Yojana, crores of people have been provided with a roof over their heads.

**(Byte - Ram Nath Kovind)**

**DIPENDRA/1038 HRS**

**TRIPTI DP-I 12-08-2026**

**VP- HAR GHAR TIRANGA**

Vice President C P Radhakrishnan has said that the spirit of Vande Mataram had inspired India's freedom struggle and continues to strengthen the nation's identity today. He said this while addressing the participants of Har Ghar Tiranga Bike Rally organized by the Culture Ministry, marking 150 years of the national song. The Vice President said that the words of the Vande Mataram had ignited patriotism and united people across regions, languages, faiths, and backgrounds in the fight against colonial rule. He recalled the sacrifices of freedom fighters including Veer Savarkar, Netaji Subhas Chandra Bose and Tirupur Kumaran, saying their courage kept the spirit of Vande Mataram alive. Mr Radhakrishnan also highlighted the Har Ghar Tiranga campaign as a people's movement that encourages citizens to actively participate, hoist the tricolour with pride, and strengthen the spirit of unity and service. He urged people to actively participate and promote the campaign.

**BYTE- C P RADHAKRISHNAN**

On the occasion, Union Ministers including Kiren Rijiju, Dr Jitendra Singh, Gajendra Singh Sekhawat, Dr Virendra Kumar, G Kishan Reddy and Rajiv Ranjan Singh were also present.

**<><>ARZOO/BHANU/0855**

**LS – ADJOURN** Lok Sabha has been adjourned till 2:00 PM following opposition uproar over several issues, including alleged police action during students' protests over the NEET issue. When the Lok Sabha assembled at 11 AM, Lok Sabha Speaker Om Birla tried to take up the Question Hour, but the opposition members raised the issue of alleged police action during students' protests and alleged anomalies in Ayodhya Ram Mandir donations. Mr Birla said today the country is celebrating International Youth Day. He said, the youth of the country have made a distinct mark in

several fields, including education, science, space, science and technology, and entrepreneurship. The Speaker said that India is earning recognition across the world due to the capabilities of country's youth. He added that the youth of the country also want discussions on issues concerning them. (Byte - Om Birla) The Speaker appealed to all the opposition members to allow the House to function. He said that there may be differences over policies and opinion, but the people of the country want to see Parliament functioning. Mr Birla said that the government has also agreed to the demand of opposition and Union Home Minister Amit Shah is ready to make his statement. He said, both the treasury benches and the opposition should work towards building consensus and engage in dialogue. The Speaker urged the opposition members not to undermine the dignity of Parliament and allow the House to take up Question Hour but the opposition were on their feet pressing their demand. However, due continuous uproar by the opposition members, the Speaker adjourned the House till 2:00 PM.

**RS – ADJOURN** The Rajya Sabha has been adjourned till 2:00 PM following opposition ruckus over several issues, including alleged police action during students' protest over NEET issue. When the House met at 11:00 AM, the Ministers laid papers of their concerned Ministry on the table of the House. The reports of the department-related Parliamentary Standing Committee on Defence, Finance, Transport, Tourism and Culture, Agriculture, Animal Husbandry and Food Processing, Coal Mines and Steel were also tabled. Amid opposition uproar, Chairman C P Radhakrishnan took up the Zero Hour. During Zero Hour, CPI (M) member John Brittas raised the issue of alleged derogatory remarks made by a member against him in the House. On the issue, Rajya Sabha Chairman C P Radhakrishnan said that certain incidents have come to his notice regarding discourteous and undignified comments being made by Members while interrupting the speeches of other Members in the House. The Chairman advised the Members to be very careful and not to hurt the sentiments and feelings of their fellow Members. He said, India's culture is unique and inclusive of diverse regional cultures, and there should be no disrespect to the cultural traditions and regional identities of Members. Satnam Singh Sandhu of the BJP raised the issue of public importance Amidst din, the Chairman

adjourned the House till 2:00 PM.

**HAR GHAR TIRANGA** This year, Har Ghar Tiranga 2026 is dedicated to the spirit of 150 Years of Vande Mataram, celebrating patriotism, pride in the Tiranga, and the love for the motherland embodied in our National Song. The campaign, started under the aegis of Azadi Ka Amrit Mahotsav, aims to encourage people to bring the Tiranga home and to hoist it to mark India's independence. It stemmed from the thought that our relationship with the national flag has always been more formal and institutional than personal. Bringing the flag home collectively as a nation thus became symbolic of not only an act of personal connection to the Tiranga but also an embodiment of our collective commitment to nation-building. The idea behind the initiative was to invoke the feeling of patriotism in the hearts of the people and to promote awareness about the Indian National Flag.

**KIRTI VARDHAN- ELEPHANT DAY**

Minister of State for Environment, Forest and Climate Change, Kirti Vardhan Singh said on World Elephant Day today that nearly 60 percent of the world's wild Asian elephants live in India, making the country a living symbol of the elephant's ecological heritage. In a social media post, Mr Singh said that India is home to one of the richest and most diverse landscapes on Earth. He highlighted that the country has 33 elephant reserves across 14 states protecting critical habitats and conserving migration routes. He added that wild Asian elephants embody majestic beauty, hold deep religious and cultural significance. The Minister described Elephants as ecosystem engineer, saying that as they roam, they disperse seeds over long distances, helping new plants to grow and maintaining ecological balance. Mr Singh urged the citizens to unite to protect and preserve these gentle giants.

**SHAILESH:: KAMINI DP-I**
**12.08.2026**
**MAHA -LANDSLIDE**

Two persons were killed and six to eight others are feared trapped after a landslide in Mumbai's Ghatkopar area early today following heavy

rain. According to Brihanmumbai Municipal Corporation officials, the landslide was reported at Gaushiya Chawl in Chirag Nagar at around 3 am. Rescue operations are currently underway. NDRF personnel, BMC staff and ambulances have been deployed at the site. <><><>

**C PRARTHNA,**

**MUMBAI/MAIL/1005 HRS**

**SHAILESH DP-I 12-08-2026**

**BHUPENDER YADAV-ENVIRONMENT DAY**

On World Elephant Day, Minister of Environment, Forest and Climate Change, Bhupender Yadav, today reaffirmed India’s commitment to securing a shared future for elephants and people. In a social media post, Mr Yadav highlighted that with 33 Elephant Reserves across 14 States, 150 scientifically validated elephant corridors, advanced population monitoring and stronger measures to mitigate human-elephant conflict, India continues to strengthen elephant conservation. He said that when the future of elephants is secure, the forests, biodiversity and ecological heritage are also secured. The Minister urged the citizens to ensure that the elephant continues to walk freely through India’s forests and landscapes for generations to come.

**<><>ARZOO/BHANU/1000 HRS**

**SHAILESH DP-12-08-2026**

**JITENDRA SINGH-VIKRAM SARABHAI**

Union Science and Technology Minister Dr Jitendra Singh has paid tribute to ISRO’s first Chairman Dr Vikram Sarabhai on his birth anniversary today. In a social media post, Dr Singh said that the ambitious dream for India that Sarabhai saw sitting in his primitive scientific set-up stands gloriously vindicated today. The Minister described Dr Sarabhai as one of the founding fathers of India's Space programme.

**<><>RISHU/BHANU/0955 HRS**

**SHAILESH DP-II 12.08.2026**

**PRAGGNANANDHAA-CHESS TOUR**

Indian Grandmaster R Praggnanandhaa defeated Javokhir Sindarov in a second round match of the Sinquefield Cup in St Louis, United States. It is his first victory in the tournament, which is the penultimate event of the Grand Chess Tour. Praggnanandhaa dominated the game from start to finish. He slowly pressed his advantage in the endgame, which arose from a queen pawn opening. Sindarov chose an endgame that was equal and should have ended in a draw. But he could not match Praggnanandhaa’s determination. The Indian kept pressing and eventually turned the drawn position into a winning one. The game lasted 95 moves. With this victory, Praggnanandhaa moved to 1.5 points from two games.

**NEELAM/PTI/1135 HRS**